నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,9 సెప్టెంబర్ 2024

నీటి ప్రవాహం తగ్గాక మట్టి దిబ్బల తొలగింపు

ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, రఘురామ కృష్ణంరాజు

కైకలూరు, మేజర్‌న్యూస్: ఉప్పుటేరులో వరద నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న గుర్రపు డెక్కన్‌ను ప్రోక్లైన్‌తో తొలగించటం పరిశీలించారు. శాసనసభ్యులు కామినేని, కృష్ణంరాజు కలిసి ఉప్పుటేరు దగ్గర ఉన్న పరిస్థితులు చూసి అధికారులతో ఫోన్లో సంభాషించారు. ఎగువ నుంచి వస్తున్న వరద దిగువకు వెళ్లేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కామినేని మాట్లాడుతూ నీటి ప్రవాహం పూర్తిగా తగ్గినాక ఉప్పుటేరులో ఉన్న మట్టి దిబ్బలను పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే ఏసురాజు,తెలుగు యువత పూల రామచందర్ (రాజి) కొల్లి బాబి, వీరమల్లు నరసింహారావు వివిధ శాఖల అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శనివారపు పేట కాజ్‌వే మూసివేత

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు –శనివారం పేట కాజువే పైకి వచ్చిన తమ్మిలేరు.మరోసారి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో నిలిపివేసిన పోలీసులు.స్కూల్ రోడ్డులో పెరిగిన ట్రాఫిక్ –కాగా మరోసారి శనివారపు పేట కాజ్‌వే మూసి వేయడంతో జేవియర్ స్కూల్, టీటీడీ కల్యాణ మండపం,ఆర్టీసీ బస్‌స్టాండ్ రోడ్‌పై ట్రాఫిక్కు విపరీతంగా పెరిగింది.

వరద పీడిత ప్రజలను
సురక్షిత ప్రాంతాలకు తరలించాలి



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరుజిల్లాలోవరదప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో జిల్లాలో వరద పరిస్థితిపై మంత్రి పార్థసారథి టెలిఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకూ కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద వాహనాలు, ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయాలనీ,సిబ్బందిని కూడా నియమించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను పునవారస కేంద్రాలకు తరలించి,భోజన,వసతిసదుపాయాలు కల్పించాలన్నారు. పునవారస కేంద్రాల పరిసరాలు, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లోని వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి తగ్గుముఖం పట్టిందని, అయినప్పటికీ వరద ప్రమాదం పూర్తిగా తొలిగిపోయే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తమ్మిలేరు, కొల్లేరులలో వరద ఉధృతి ఎక్కువగా ఉందని, ఆయా గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రమాదముంపు తొలగేవరకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వరదల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారథి చెప్పారు.

వరద ప్రమాదం ముగిసే వరకు
కలిసికట్టుగా పనిచేయాలి

-వరద ప్రమాదం తగ్గే వరకూ ప్రత్యేక అధికారులు మండలాల్లోనే ఉండాలి

ఏలూరు,మేజర్‌న్యూస్:జిల్లాలో వరదప్రమాదం తగ్గే వరకు ఎటువంటి నష్టాలు కలగకుండా అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆదివారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టిందని, జిల్లాలో తమ్మిలేరు, కొల్లేరులలో కొంతమేర వరద ఉధృతిఉన్నదని అయినప్పటికీ అధికారులందరూ వరద ప్రమాదం తగ్గేవరకూ అప్రమత్తం ఉండాలన్నారు. కొల్లేరు నుండి ఉప్పుటేరులోనికి వరదనీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. కొల్లేరు ప్రాంతాలంలోని వరద నీటిఉధృతి కారణంగా కాజ్‌వే, కల్వర్టుల వద్ద ప్రజలను వాహనాల రవాణాను నియంత్రించాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు వరదలు తగ్గే వరకూ వారికి కేటాయించిన మండలాల్లోనే ఉంది, పరిస్థితిని పరిశీలించాలన్నారు.ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని, ముఖ్యంగా పెదపాడు, మండవల్లి, కొల్లేరు ప్రాంతాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను పునరావాసకేంద్రాలకు తరలించని,భోజన,వసతి సదుపాయాలు బాధితులకు సక్రమంగా అందేలాచర్యలు తీసుకోవాలని, బాధితులకు అందించే భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలన్నారు.వరద ముంపునకు గురైన గ్రామాలలో ఇంటినుండి బయటకు వచ్చేందుకు వీలులేని కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు

ఏలూరు,మేజర్‌న్యూస్:జిల్లాలోనమోదవుతున్నఅధిక వర్షపాతం కారణముగా జిల్లాలోని అధికారులు వరద ముంపు ప్రాంతములలో సహాయక చర్యలలో నిమగ్నమైన దృష్ట్యా ది.9వ తేదీ సోమవారము ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దయింది.కలెక్టర్ వారి కార్యాలయమునందు,జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయములు, మండల కార్యాలయములు, మున్సిపల్ కార్యాలయములలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఏర్స్) కార్యక్రమము రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు.

నేడు ఏలూరు జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు

ఏలూరు,మేజర్‌న్యూస్: భారీ వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఈ నెల 9వ తేదీ సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కె వెట్రీ సెల్వి తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలే ముఖ్య భాగస్వాములు

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

పెదవేగి,మేజర్‌న్యూస్:దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించారు.. ఈ ఈ సందర్భంగా పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే చింతమనేనికి వింత పత్రాలు అందించగా వారి సమస్యలను సవినయంగా ఆలకించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తక్షణమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన వరద ముంపు వల్ల దెందులూరు నియోజకవర్గంలో ముంపుకు గురైన పెదపాడు ప్రజల సహాయక చర్యలకు అండగా నిలుస్తూ పెదపాడు మండలం జయపురం గ్రామానికి చెందిన నెక్కంటి కల్కీశ్వర్ రావు లక్ష రూపాయల విరాళాన్ని, పెదపాడు గ్రామానికి చెందిన గుండి రెడ్డి సింహాచలం ఆధ్వర్యంలో గండిచెరువు గరువు గట్టు ప్రాంతానికి చెందిన పలువురు గ్రామస్తులు రూ.25 వేలను అందించగా మరికొందరు తమవంతు సహాయాన్ని అందించి వరద సహాయక చర్యల్లో భాగస్వామ్యం అవుతున్నారు. సందర్భంగా వరద సహాయక చర్యల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతున్న ప్రతీ ఒక్కరికీ కూటమి ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియచేస్తున్నామని, ఎన్నో కుటుంబాలను నష్టపరచిన వరద సహాయక చర్యల్లో ప్రతి ఒక్కరూ తమవంతుగా భాగస్వామ్యం కావాలని తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

– ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



యలమంచిలి,మేజర్‌న్యూస్:వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులుబొమ్మిడినాయకర్ అన్నారు.ఆదివారం పాలకొల్లు నియోజకవర్గం, యలమంచిలి మండలం, వై. వి.లంక గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాయకర్, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సీజనల్‌వ్యాదులు ప్రాబలుతున్నాయని, ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని అన్నారు .గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని, కలుషితమైన నీరు,ఆహారం వంటివి తీసుకోరాదనీ, ఇటీవల ఎక్కువగా ప్రభలే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, డేఏరియా వంటి వ్యాధులను నివారించాలని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న, రాజమండ్రి పల్స్ హాస్పిటల్ వైద్యులు డా.కొల్లూరు వంశీ కృష్ణ, డా.లక్ష్మణ్‌లను ఎమ్మెల్యే నాయకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదాప్రమీల, వినుకొండ రమేష్,బావిశెట్టిసాంబ, పాటబల్ల బాలాజీ, పోతుల శ్రీనివాస్, జనసేనపార్టీనాయకులు పోలిశెట్టి సాంబ, గంటా కృష్ణ, మైల వసంత రావు, ఒడుగు ఏసుబాబు,తోటశ్రీధర్, బెల్లం కొండ నాయుడు కొణిదెలశ్రీను, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యేలు బొలిశెట్టి, ఆరుమిల్లి రాధాకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు,రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ప్రైవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం శశి కళాశాల ఆడిటోరియంలో ఆదివారం జరిగిన అపుస్మ జిల్లా సర్వసభ్య సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గడిచిన ఐదేళ్లలో ప్రైవేటుపాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా వైసీపీ ప్రభుత్వం నిర్ణయాలుతీసుకుందని విమర్శించారు. ఆర్టీసీ బస్సులు తిరగనిచోట కూడా స్కూల్ బస్సులు తిరుగుతున్నాయని అలాంటి స్కూలు బస్సులపై 300శాతం టాక్స్ విధించిన ఘనత జగన్ కే చెల్లుతుంది అన్నారు. ఈ సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో తనకు తెలుసని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలలు అనగానే పెద్ద పెద్ద సంస్థలను దృష్టిలో పెట్టుకొని చిన్న పాఠశాలలను కూడా వారి జాబితాలో చేర్చి ఒకే విధమైన విధానాలను అమలు చేయడం కూడా సరికాదన్నారు. ఉన్నత విద్య చదువుకుని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చిన్న చిన్న పాఠశాలలను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అలాంటివారినిఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. కచ్చితంగా అపుస్మనాయకులు చెప్పినసమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రపంచంలో ఒక మోడల్ రాజధానిగా నిర్మించుకుందాం అన్న అమరావతి ప్రాంతం వరదల్లో చిక్కుకొని అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విజయవాడ పూర్వస్థితికి వచ్చేలా కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అన్ని స్వచ్ఛంద సంస్థలు విరాళాలు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ,ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,ఆపుస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ,రాష్ట్రఅధ్యక్షులు రామచంద్రా రెడ్డి,జిల్లాఅధ్యక్షులు పాపారావునాయుడు, జిల్లా కోశాధికారి ఏవేవి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

వరద పెరుగుదల దృష్ట్యా కొల్లేరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఐజీ,ఎస్‌పి,ఎమ్మెల్యే

పెదపాడు,మేజర్‌న్యూస్:ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్‌కుమార్ పోలీస్ అధికారులు పెదపాడు మండలం పాత పెదపాడు గ్రామము కొణికి, సత్యవోలు, నాయుడు గూడెం, వడ్డీగూడెం,గుడిపాడు గ్రామాలలో పర్యటించారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల మూలంగా వరద నీరు లోతట్టు ప్రాంతాలకు వచ్చి చేరటం వలన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో వరద నీటి పరిస్థితిని పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ బుడమేరుకు వచ్చిన వరద నీరు పెదపాడు మండలం మీదుగా కొల్లేరు సరస్సు నకు కలిసే పెదపాడు మండలంలో పలు గ్రామాలు ముంపుకు గురైన నేపథ్యంలో సదరు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశా మన్నారు. స్టేట్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ సిబ్బందితో ఐజి మాట్లాడుతూ పెదపాడు మండలంలో లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉంటున్నటు వంటి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేయబడిన పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందికి తగినసూచనలు సలహాలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు.ఐజి,జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ నీటికి ఎదురుగా వెళ్లరాదని,వరద నీరును అంచనా వేస్తూ ప్రజలు జాగ్రత్తలను వహించాలని, ఎటువంటి ఆస్తి నష్టం కాని ప్రాణనష్టంగానే జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కొణికి గ్రామంలో క్షేత్రస్థాయిలో నీటి ప్రవాహ వేగాన్ని పరిశీలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు ఐజిని కలిసి పెదపాడు మండలంలో మూడు గ్రామాలకు వరద నీరు వచ్చి చేరిందని,ఏలూరు మండలంలో 18 గ్రామాలకు వరదనీరు చేరిందని తెలియ చేశారు. ఐజితో పాటుగా ఏలూరు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పెదవేగి ఇన్స్పెక్టర్ నబీగారు,పెదపాడు ఎస్ఐ శుభ శేఖర్, పోలీస్ సిబ్బంది, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో చిక్కుకున్న పేదలను అక్కున చేర్చుకున్న ఎస్ఎస్సి

పెదపాడు,మేజర్‌న్యూస్:బుడమేరు వరద నీటి ప్రభావంతో జలదిగ్బంధంలో ఉన్న పెదపాడు మండలంలోని శివారు గ్రామాల ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోసోషల్ సర్వీస్ సర్వీస్ సెంటర్ సిబ్బంది సర్వే చేశారు. ఆ తరువాత కొందరు ఏలూరు జేవియర్ నగర్లోని బిషప్ హౌస్‌లో గలసోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్సి) డైరెక్టర్ రెవ. ఫాదర్. టి. ఇమ్మానియెల్ ను కలిసి అక్కడ ప్రజల కష్టాలు వివరించారు. దీనితో ఫాదర్ ఇమ్మానియేల్ ఎస్ఎస్సి చైర్మన్, ఆర్‌సిఎం పీఠాధిపతి జయరావు పొలిమేరను సంప్రదించి,వారి ఆదేశాలు,సూచనల మేరకు 2500 మందికి భోజనంప్యాకెట్లు అందజేశారు.

ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్‌తో పాటు ఏలూరు అమలోద్భవి కథెడ్రల్ విచారణ గురువులు ఐ.మైఖల్,పెదపాడువిచారణ గురువులు ఫాదర్ మెల్కీయార్,ఫాదర్ డి.ప్రతాప్ ఆర్డీవో ఖాజావలి, తాసిల్దార్, వీఆర్వో,వీఆర్ఏ, సోషల్ సర్వీస్‌సెంటర్ సిబ్బంది డాక్టర్ ఎన్.కృపానందం,ఎస్.కాసు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం జరగాల్సిన మీకోసం కార్యక్రమం రద్దు.. నేడు విద్యాసంస్థలకు సెలవు

భీమవరం,మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని రేపు సోమవారం సెప్టెంబరు 9వ తేదీన జరగవలసిన మీకోసం – ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.డివిజన్, మండల కేంద్రాల్లో కూడా మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

పాఠశాలలకు సోమవారం సెలవు .. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా రేపు సెప్టెంబర్ 9వ తేదీ సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,అంగన్వాడి సెంటర్లకు సెలవును ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సెలవును అన్ని పాఠశాలలు తప్పనిసరిగా అమలు చేయాలని, అమలు చేయని పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టపగలు ఊటుకూరులో వ్యక్తి దారుణ హత్య

ఈ ఘటనతో భయం గుప్పెట్లో గ్రామస్తులు

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : ముదినేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలో జరిగిన హత్యఘటనతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. ఎప్పుడు ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతం హత్య ఘటనతో భయం గుప్పెట్లోకి నెట్టింది. మృతుని కుమారుడు పోసిన చైతన్య ప్రసాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఊటుకూరుకు చెందిన పోసిన బాలకోటయ్య (51) ఈనెల 7వ తేదీ ఉదయం మల్లపరాజగూడెం గ్రామంలో పని చేస్తున్న జెసిపి వద్దకు ఆయిల్ క్యాన్ ఇవ్వడానికి బయలుదేరాడు. జెసిపిలో ఆయిల్ పోసిన డ్రైవర్ మరో క్యాన్ తీసుకొనిరామనగా బాలకోటయ్య పల్సర్ మోటార్ బైక్ పై ఊటుకూరులో ఇంటికి వస్తున్నాడు. ఉదయం 9 గంటలకు పాలడుగు బాబూరావు ఫోన్ చేసి నీ తండ్రి బాలకోటయ్య చెరువు దగ్గర రోడ్డు మార్జిన్ వద్ద పడి మెడ వెనుక భాగమున , తలపై ముఖంపై నరికి రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడని కుమారుడు చైతన్య ప్రసాద్ తెలిపాడు. నేను మా కుటుంబ సభ్యులతో ఘటన స్థలానికి వెళ్ళగా చనిపోయి రక్తపు మడుగులో ఉన్నట్లు గుర్తించాను

పాత కక్షలు కారణమా :మా తండ్రి హత్యకు పాత కక్షలే కారణమని కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మా మేనమామలతో పాత కక్షలు పురస్కరించుకునిఈ హత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కైకలూరు రూరల్ సీఐ కృష్ణ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై వెంకట్ కుమార్ గ్రామంలో పోలీస్ వికెట్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్సీ జయ మంగళ

– తక్షణమే గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు

కైకలూరు,మేజర్‌న్యూస్: వరద ముంపు బారిన పడిన గ్రామాల్లో పర్యటించిన వైసిపి ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ కైకలూరు మండలంలోని తామరకొల్లు వేమవరప్పాడు గ్రామాల మధ్య రోడ్డుపై మూడు అడుగులు మేర వరద ప్రవహించటంతో రాకపోకలు నిలిచిపోయాయి అలాగే కైకలూరు గోపవరం గ్రామాల మధ్య పుల్లవ ట్రైన్ పై వంతెన పూర్తిగా నీటిలో మునిగిపోయింది. దీనితో రాకపోకలు బంద్ అయినాయి.. ఆటపాక, అగ్రహారం మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి.. రాకపోకలు పునరావతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ జయ మంగళ మాట్లాడుతూ అధికారులు, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సర్వ తీసుకుని నియోజకవర్గం లోని మెయిన్ డ్రైన్లు కొమ్ము లేరు, పుల్లవ, పోల్ రాజ్, వార్లకోడు, చిన్న కొమ్ము లేరు, శ్యా%శీ%పు డ్రైన్‌లో పేరుకుపోయిన గుర్రప్ప దెక్క తక్షణమే తొలగించే విధిగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హోమం

పెనుగొండ,మేజర్‌న్యూస్: భక్తుల కొంగు బంగారంగా, కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి గాంచిన పెనుగొండ పంచాయతీ ఆవరణలో గల సంపత్ వినాయక స్వామి వారి ఆలయము నందు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హోమం గణపతి నవరాత్రుల సందర్భంగావేదపండితులతో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేతలి శ్రీరామారెడ్డి ఉషారాణి ,గుబ్బల లక్ష్మీనారాయణ నాగలక్ష్మి దంపతులచే హోమం నిర్వహించారు.మానవుల కష్టాల నుండి గట్టెక్కించేది శ్రీ వినాయక ప్రతం.లక్ష్మీ గణపతి హోమాన్ని వడగం సత్యనారాయణ శర్మ, ప్రధాన అర్చకులు కావూరి బాలకృష్ణ బృందం వారిచే అత్యంత వైభవంగా నిర్వహించారు. తదనంతరం భక్తులకు ఉపవాస దీక్ష అనంతరం నవగ్రహ హోమములు తదనంతరం లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక హారతులుఇచ్చారు.భక్తులుఅధికసంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించుకునితీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొత్తపల్లి వారి వీధిలో యాదం రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

నర్సాపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలోని 24వ వార్డు కొత్తపల్లి వారి వీధిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉత్సవంలో యాదం రెడ్డి మహేష్, తులసి దంపతులు పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. వాడపల్లి సాయిరాం ఆచార్యుల ఆధ్వర్యంలో మొదటిరోజు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కొప్పినీడి గోపి, కుంచే ఈశ్వరరావు, యాదం రెడ్డి సుబ్బారావు, శేషగిరిరావు, నెల్లూరు వీరాస్వామి, నాగేశ్వరరావు, వలవల నాగేంద్రబాబు, పొగాకు బుజ్జి, చిగటపు బాబి, తిరుమల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో పదవ తరగతి విద్యార్థిని మృతి

- పూళ్ల హైస్కూల్లో కొనసాగుతున్న వివాదాలపర్వం

భీమడోలు,మేజర్‌న్యూస్: పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుతో ఇతర ఉపాధ్యాయులు,సిబ్బందికి మధ్య తలెత్తిన విభేదాలు తీవ్రతరమయ్యాయి. ఈ విషయమై జిల్లా అధికారి ఒకవైపు, ఉపాధ్యాయ సంఘాలు మరొకవైపు ఉండటంతో సమస్య సామరస్య పరిష్కారానికి తావు లేకుండా పోయింది. ఎవరి ఆధిపత్యం వారు కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంలో యాజమాన్యం విఫలమైన కారణంగా పాఠశాల ఆవరణలో డెంగ్యూవ్యాప్తి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఒక బాలిక డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతూ రెండురోజులక్రితం చనిపోయారని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఇతర వివరాలలోనికి వెళితే ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది పరస్పరం ఒకరిపై మరొకరు జిల్లా పరిషత్ సీఈఓ కు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ అధికారిగా భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సి ఇ ఓ నియమించారు.. దీనిపై విచారణ జరిపిన మండల పరిషత్ అధికారి తన విచారణ నివేదికను సిఇఓ. కార్యాలయానికి సమర్పించారు. దీనిపై ఆయన నిర్ణయం తీసుకోవాల్సివుంది.దీనిని పక్కన పెడితే ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాఠశాల పరిశుభ్రత పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి ఉదాహరణగా పాఠశాల ఆవరణ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు కిటికీల ద్వారా తరగతి గదుల్లోకి వస్తున్నాయి. ఈనేపథ్యంలో దోమలు విపరీతంగా పెరిగాయి.స్టోర్ రూమ్ పరిసర ప్రాంతాల్లో దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. దీనిని గమనించిన కొందరు డివిజన్ స్థాయి అధికారులు పరిసరాలను బాగు చేయమని బాధ్యులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఏ విధమైన పనులు జరగలేదు. ఇదే క్రమంలో ఆ సమీపంలో గల తరగతి గదులకు విద్యా బోధన చేసేందుకు వెళ్లే ఉపాధ్యాయులు కొందరు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం డెంగ్యూ దోమల నుంచి రక్షణ కోసం విద్యార్థుల కాళ్లకు కొబ్బరి నూనె రాసుకునేందుకు సొంతంగా ఏర్పాటు చేయడం గమనార్హం. చివరకు పదవ తరగతి చదువుతున్న పేదాడ మీనాక్షి అదే విద్యార్థి డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ ఏలూరులోని ఆంధ్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈఘటనపై ప్రభుత్వ అధికారులు తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు,సహచరవిద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఉపాధ్యాయులు, సిబ్బంది తమ మధ్యన తలెత్తిన విభేదాలను పక్కన పెట్టి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం పాఠశాల ఆవరణ శుభ్రం చేయవలసి ఉంది. ఈ విషయమై భీమడోలు మండల విద్యాధికారిని వివరణ కోరగా, హైస్కూల్ విషయంలో తమ బాధ్యత నామమాత్రమేనని, దీనిపై జిల్లా ఉప విద్యాధికారి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.అయినప్పటికీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతిస్తూఆవరణ బాగు చేసేందుకు బాధ్యులతో మాట్లాడుతానన్నారు.

భీమవరంలో వుప్ వైశ్య 20వ హౌస్ మార్కండేయ ప్రారంభం

భీమవరం, మేజర్‌న్యూస్ : "స్టాప్ థింకింగ్ ఐ,స్టార్ట్ థింకింగ్ వీ"అనే నినాదంతో ప్రారంభమైన 'వీ వైశ్య' సంస్థ భీమవరంలో 20వ హౌస్ మార్కండేయను స్థాపించడం పట్ల గ్లోబల్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.సువర్ణకుమార్ హర్షంవ్యక్తంచేశారు.ఆదివారం భీమవరం లోని జడ్డు బ్రహ్మజీరావు కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హౌస్ మార్కండేయను అధికారికంగా ప్రారంభించి, సంస్థ కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈసందర్భంగా డాక్టర్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ, 'వీ వైశ్య' ఆర్యవైశ్య వ్యాపారవేత్తలకుఒకమేలైన వేదిక.స్థానికవ్యాపారాలను గ్లోబల్ స్థాయికి తీసుకువెళ్లేందుకు 'వీవైశ్య' ఎంతో సహాయపడుతుంది. వ్యాపారులు ఆటో పైలెట్ మోడ్‌లోతమ వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి ఇదిమంచి అవకాశాన్ని కల్పిస్తుంది" అని అన్నారు.హౌస్ మార్కండేయ అధ్యక్షుడిగా నెల్లి కృష్ణమోహన్, కార్యదర్శిగా కేశవరపు రాజశేఖర్,ట్రెజరర్‌గా రాహుల్ సాయి నియమితులయ్యారని, మొత్తం 55మంది సభ్యులు ఈ హౌస్‌లో భాగస్వాములయ్యారని తెలిపారు.

బోరు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: పేదల పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. గత 20 సంవత్సరాల నుండి మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఎస్సీకాలనీలో మంచినీటి బోరు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎన్నికల సమయంలో కాలనీవాసులు ఎమ్మెల్యే మద్దిపాటి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బోరు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం ఉదయం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే బోరు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడితే దానిలో భాగముగా గ్రామంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేసే అరాచకాలను ప్రజలకు వివరించడానికి పర్యటిస్తుండగా వైసిపి నాయకులు కొంతమంది అడ్డుకున్నారు.5 సంవత్సరాల పరిపాలనలో అన్ని అరాచకాలే తప్ప పేద ప్రజలకు సహాయపడే కార్యక్రమాలు ఏ ఒక్కటి చేయలేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు పోలిన శ్రీను, మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దిపాటి రత్నాజీ, రాయపాటి సోమేశ్వరరావు, కారుమంచి మురళి, పసుమర్తి సోమ శేఖర్,మద్దాల వెంకటేశ్వరరావు, ఇమ్మానుయేలు, తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కాలువకు గండి..

ప్రజలెవరు కాలువలు దాటవద్దని కోరిన ఎస్సై మహేశ్వర రావు...

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని రెడ్డి గణపవరం గ్రామ సమీపంలోని కాలువ పొంగి పోర్లాటంతో కాలువ కు గండి పడింది.ఆదివారం సాయంత్రం ఎస్సై దుర్గ మహేష్ కాలువలను పరిశీలించారు.వర్షాలు మరింత ఎక్కువైతే వాగు కొట్టుకుపోయే పరిస్థితి ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మండలంలోని పలు వాగులను ఆయన పరిశీలించి స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు జోరుగా కురుస్తుండడంతో ప్రజలెవరు కాలువలు దాటవద్దని స్థానిక ఎస్సై దుర్గ మహేశ్వర రావు ప్రజలను కోరారు. వర్షాలు తగ్గేంత వరకు ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని ఏమైనా పనులు ఉంటే వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు.

వినాయక విగ్రహాల నిమజ్జనంలో ప్రాణనష్టం జరగకుండా చర్యలు

వరద ముంపు తగ్గిన తరవాతే నిమజ్జనం

ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ప్రాణనష్టాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై ఆదివారం అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద నీరు ఎక్కువగా ప్రాంతాలలో వరదనీరు తగ్గిన తరువాతవినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. నిమజ్జనం చేసే చెరువు, కాలువలు వంటి ప్రదేశాలలో నీటి ప్రవాహాన్ని పరిశీలించాలని, నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, నిమజ్జనం చేసే విగ్రహాలు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ లు, జేసీబీలు వంటివి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఎక్కువగా నీటి వనరులలోనికి వెళ్లకుండా చూడాలన్నారు. నిమజ్జనం కార్యక్రమం పగలు సమయంలోనే జరిగేలా చూడాలన్నారు. నిమజ్జన ఉరేగింపుల సమయంలో అధిక సంఖ్యలో ప్రజలు, వాహనాలు పాల్గొనే అవకాశం ఉన్నందున, వరదలు కారణంగా వంతెనలు బలహీనంగా ఉన్న ప్రాంతాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి అనుమతులు ఒకే రోజు జారీ చేయకుండా చూడాలన్నారు. నిమజ్జనం చేసే ప్రదేశంలో భద్రతా సిబ్బంది, గజ ఈతగాళ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను ముందు గానే గుర్తించి అటువంటి ప్రదేశాలలో నిమజ్జనానికి అనుమతులు జారీ చేయవద్దని కలెక్టర్ చెప్పారు. గత అనుభవాలను దృష్టిలోఉంచుకుని, అటువంటిసంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనంనకు సంబంధించి మండల స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులకు సూచించారు.

నిత్యాన్నదానం ట్రస్ట్‌కు విరాళాలు

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు వేరు వేరు ప్రాంతాల భక్తులు విరాళాలు సమర్పి ంచారు.ఏలూరు నగరానికి చెందిన రాయప్రోలు వెంకట రామ వినయ్ కౌశిక్ దంపతులు రూ 1లక్ష 1వెయ్యి 116లు, తాడేపల్లిగూడెం కు చెందిన వీర వెంకట సూర్య కుమారి దంపతులు రూ1లక్ష 1వెయ్యి 201లు విరాళాలను సమర్పించారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి సూపర్డెంట్ డివిఎన్ రాజు, నటరాజు, దాతలకు స్వామివారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు అండగా ముస్లిం మైనారిటీలు

రూ.1లక్షా 35 వేల విరాళం అందజేత

చింతలపూడి,మేజర్‌న్యూస్: విజయవాడవరదబాధితులకు సహాయార్థంగా చింతలపూడి పట్టణ ముస్లిం మైనారిటీ లు మేము సైతం అండగా ఉంటాం అని లక్షా ముప్పై ఐదు వేల రూపాయల నగదును ఆదివారం రాష్ట్ర జమాత్ ఇస్లామి హింద్ అధ్యక్షుడు ఎండీ రఫీక్‌కు అందజేశారు. జామియా మసీదు కమిటీ,పట్టణ జమాత్ ఇస్లామి హింద్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ ముస్లిం మైనారిటీల నుండి లక్షా యాభై ఐదు వేల రూపాయల నిధులు వసూలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్ మాట్లాడుతూ పొరుగు వారు కష్టాల్లో ఉంటే చేయి అందించాలి అన్నదే ఇస్లాం ముఖ్య ఉద్దేశం అని,అందులో భాగంగానే జమాత్ ఇస్లామి హింద్ ఇటీవల కేరళ లో వరదల్లో బాధితుల కోసం పదికోట్లరూపాయలు విరాళం ఇచ్చిందని తెలిపారు.విజయవాడ వరదల్లో చిక్కుకున్న బాధితులకు కులమతాలకుఅతీతంగా అందరికీ జమాత్, ఐవైఎం సభ్యులు చేయూత ఇస్తున్నారు అని అన్నారు.వరదలు తగ్గిన తర్వాత కూడా బాధితులకు ఇంటి అవసరాలనిమిత్తం,వైద్యంనిమిత్తం ఈ విరాళాన్ని వినియోగిస్తాం అని రాష్ట్ర అధ్యక్షుడు రఫిక్అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి జామియా మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలానీ,ఉపాధ్యక్షుడు ఎండీ అక్బర్ అలి,జమాత్ ఇస్లామీ హింద్ శాఖ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, ఐ వైయం అధ్యక్షుడు ఎండీ రఫీ ,ముస్లిం పెద్దలు, ఐవైయం యస్సైఓ యువకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ సమస్యలు పరిష్కరించండి

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ : కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌ల న్యాయయమైన డిమాండ్ లు పరిష్కరించాలని జిల్లా నాయకులు సున్నం శ్రీరాముల దొర డిమాండ్ చేశారు. ఆదివారం ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నము అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి ఎన్ ఎం, బీఎస్సీ నర్సింగ్ చేసి పిహెచ్ సి సిహెచ్ సి లలో 15 సంవత్సరాలు పైబడి కాంట్రాక్టు స్టాఫ్ నర్సులుగా సేవలందిస్తున్న వారిని ముందుగా రెగ్యులర్ చేయడమే సమంజసమని, స్టాఫ్ నర్సులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ కి ఏ ఎం మరియు హెచ్ ఈ ఏ సంపూర్ణ మద్దతు తెలియజేస్తు, కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసి వారికి న్యాయం చేయాలని అలాగే గిరిజన ప్రాంతంలో ఆరోగ్య శాఖ లో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, గత ప్రభుత్వం హయంలో గిరిజన ప్రాంత కాంట్రాక్టు ఉద్యోగులు చాలా తక్కువ మంది మాత్రమే రెగ్యులర్ అయ్యారని, గిరిజన ఉద్యోగులకు అన్యాయం జరిగిందని వారికి కూటమి ప్రభుత్వం లోనైనా కాంటాక్ట్ ఉద్యోగులను ప్రత్యకంగా జీవో తీసుకొని రెగ్యులర్ చేసి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్టాఫ్ నర్సులు చేస్తున్న రెండో రోజు నిరసన కార్యక్రమం లో పాల్గొని వారి మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో నర్స్ ఆర్.రమాదేవి, ఎం.కుమారి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరంపై పోలీసుల దాడి

కుక్కునూరు.మేజర్ న్యూస్ : ఆదివారం నాడు మధ్యహ్నం 4.00 గంటలకు కుకునూరు సిఐ ఎం రమేష్ బాబు గారికి రాబడిన సమాచారం మేరకు కుక్కునూరు ఎస్సై ఎస్ రామకృష్ణ వారి యొక్క సిబ్బందితో కుక్కునూరు మండలం, శ్రీధరవేలేరు గ్రామ శివారులో గల మామిడితోటలో సారా బట్టీలపై దాడి చేసి సుమారు 500ల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లుగా కుక్కునూరు ఇన్స్పెక్టర్ రమేష్ బాబు తెలియ చేసినారు

కొప్పర్రులో వినాయక ప్రతిమ ప్రతిష్ట

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :మండలంలోని కొప్పరు గ్రామంలో శ్రీ షిరిడి సాయి బాబా ఆలయం వద్ద శరన్నవ రాత్రుల సందర్భంగా శనివారం వినాయక ప్రతిమ ప్రతిష్టించారు.తొలిరోజు పూజా కార్యక్రమం పోలిశెట్టి వీర వెంకట నరసింహారావు పద్మ దంపతులు,పోలిశెట్టి ప్రసాద్ వెంకట సత్యవతి దంపతులతో కొనసాగింది. కొల్లూరి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప కమిటీ పరిసర ప్రాంత గ్రామాల భక్తులు హాజరయ్యారు.

పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50 శాతం ఫీజురాయితీ కల్పించండి

ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్‌క్లబ్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్స్ అపుస్మా జిల్లా కార్యవర్గ సమావేశం తాడేపల్లిగూడెం శశీ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, జోన్‌అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులకు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ తాడేపల్లిగూడెం తరపున జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర, జిల్లా, జోన్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు మన విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే చాలా వరకూ పాఠశాలలు జర్నలిస్టు పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నామని. మిగిలినవారితో కూడా చర్చించి దాదాపుగా అందరితో ఫీజు రాయితీ ఇప్పించే విధంగా కృషిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్, ఉపాధ్యక్షులు చింతకాయల దొరబాబు,సహాయ కార్యదర్శి కొత్తపల్లి గోపీచంద్, ఏపేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వర ప్రసాద్, ఉపాధ్యక్షులు సుందరనీడి లక్ష్మయ్య,ఎలక్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు గారపాటి ప్రసాద్,ప్రెస్‌క్లబ్ సభ్యులు మైలవరపు రవికిరణ్, వానపల్లి పుండరీకాక్షుడు, శీలి మహేష్, గంటా శివ, గంట శ్రీనివాస్, మేక ఆదినారాయణ, కాసాని వెంకటరత్నం, చిట్రోజు కృష్ణ, అయితం ప్రసాద్, కమల్, చందు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలవడం ఎంతో సంతోషం

భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం శనివారం నందు భీమవరం మోహన్ సర్వీస్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రోప్రైటర్ కె. బాలకృష్ణం రాజు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి రూ.2 లక్షల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ పేరున అందజేశారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా వాసులు ముందు వరుసలో ఉండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు.

ఘనంగా గణపతి మహోత్సవం

భారీ అన్న సమారాధన

టి.నరసాపురం,మేజర్‌న్యూస్: టి.నర్సాపురం ప్రధాన కూడలి నందు ఏర్పాటుచేసిన గణేష్ మండపము నందు ఆదివారం అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరిగింది.బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చాట్రాతి యుగంధర్అన్నప్రసాదవితరణ ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల కమిటీని అభినందించారు.ఈ సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు కొనకళ్ళ మోహన్ కుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో గత ఏడు సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని నిమగ్నానికి ముందు రోజుఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం ఆనవాయి తీగా వస్తుందని వివరించారు.

ఈ సంవత్సరం 8వ సంవత్సరం వాతావరణ సహకరించకపోవడం ఊరిలో విష జ్వరాల దృష్ట్యా వినాయకుడు ఉత్సవాలు మూడు రోజులు మాత్రమే నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి కృష్ణ,వంటిపల్లి సురేష్,మొత్తంశెట్టి లక్ష్మీనారాయణ,ప్రదీప్ ,సత్య నారాయణ మూర్తి, నల్లూరు శ్రీనివాస్,జూలూరి నగేష్, పలగని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి రూ.5లక్షల చెక్కు అందజేసిన భీమవరం హాస్పిటల్స్

భీమవరం,మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు పశ్చిమగోదావరి జిల్లా నుండి వరద సహాయం కొనసాగుతూనే ఉంది. దీనిలో భాగంగా భీమవరం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ బి.గోపాల్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.వి. కృష్ణంరాజు శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి ఐదులక్షల రూపాయల చెక్కును అందజేశారు. వరదలలో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తున్న దాతలకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఘనంగా గణపతి మహోత్సవాలు

పాలకొల్లు ,మేజర్‌న్యూస్: స్థానిక మహాత్మా గాంధీ రోడ్డులోని బంగారం కోట్లు వద్ద గణేష్ ఉత్సవ కమిటీ గణపతి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు, భక్తిశ్రద్ధలతో పూజలు గావించారు, ఈ కార్యక్రమానికి సీనియర్ రాజకీయ నాయకులు గుణ్ణం నరసింహ నాగేంద్రరావు (నాగబాబు) బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్ది, పట్నాల జ్యువెలర్స్ అధినేత పట్నాల కిషోర్, సారధి ,శేట్ తుకారం, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేంద్ర, తుల రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు,